~~అక్టోబరు, 2014~~
~~200 పేజీలు~~
~~₹60/- :: US$7~~

విలువున్న పత్రిక - విలువైన పత్రిక

# రచన

ఇంటింటి పత్రిక

**అక్టోబరు, 2014 సంచికకు అనేకానేకమంది అందించిన**
**బాపు గీతాక్షరాలు అనే అపురూప సంపదను**
**తనలో ఇముడ్చుకోవడానికి ఓ నెల ఆలస్యం అనివార్యమౌతోంది.**
**ప్రత్యేక సంచికగా 1, నవంబరు, 2014న విడుదల!**

1971 మార్చి 1వ తేదీన నేను ఆనాటి త్రివేంద్రంలోని I.S.R.O.లో ఉద్యోగంలో చేరడం జరిగింది. తుంబా రాకెట్ కేంద్రం రైల్వే స్టేషన్‌కి ఫౌండేషన్ వేయడానికి భారతదేశ అంతరిక్ష పరిశోధన పితామహుడు శ్రీ విక్రమ్ సారాభాయి 1971 డిసెంబరు 29వ తేదీన త్రివేంద్రం రావడం జరిగింది.

శ్రీ విక్రమ్ సారాభాయి హెలికాప్టర్‌లో దేశ తీరప్రాంతాన్నంతటినీ పరిశీలించి శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి అనువైన ప్రదేశంగా గుర్తించి, ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అప్పటికి గట్టిగా రెండేళ్లు అవుతుందేమో!

ఈనాడు భారతదేశం 'మార్స్'ని చేరుకోగలిగిందంటే అందుకు ఆయన ఆనాడు గ్రౌండ్ లెవెల్ వరకూ వేసిన పునాదే కారణం అన్నది నిర్వివాదాంశం!

29 రాత్రి కోవెలం బీచ్ రిసార్టు హోటెల్‌లో గడిపి మరునాడు ఉదయం విమానంలో ఆయన తిరిగి అహమ్మదాబాదు వెళ్లాలి. కానీ ఆ రాత్రి నిద్రలోనే ఆయన తనువు చాలించినట్లు ఆ మరునాడు ఉదయం తెలియవచ్చింది. అందరూ ఆఫీసులకు చేరుకునే సమయానికి ఆ వార్త దావానలంలా వ్యాపించింది. డైరెక్టరు స్థాయి నుంచి కళాసీ వరకూ అందరూ కోవెలం బీచ్ రిసార్టు హోటెల్‌కీ, ఆ మీదట కాలినడకన శ్రీ విక్రమ్ సారాభాయి పార్థివ దేహం వెనుకనే విమానాశ్రయానికీ వెళ్లడం ఇప్పటికీ కళ్లకుకట్టినట్లుంది. అందరం అంత దూరం కాలినడకని ఎలా వెళ్లామో తల్చుకుంటే ఇప్పటికీ ఒళ్లు గగుర్పొడుస్తుంది.

అదీ ఆ రోజుల్లో ఆయన పట్ల అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉద్యోగులకున్న గౌరవాభిమానాలు!

ఆ వార్తను 'ది హిందు' మొదటి పేజీలో ప్రముఖంగా ఇలా ప్రచురించింది :

**THE HINDU**

**INDIAN AIRLINES FLIGHT DELAYED BY**
**ONE AND HALF HOUR**
**TO CARRY IT'S PRECIOUS CARGO**

# రచన
## ఇంటింటి పత్రిక

**అక్టోబరు - నవంబరు, 2014 ప్రత్యేక సంచిక**

**పేజీలు : 276 (56 పేజీలు రంగుల్లో) :: వెల : రు. 90/-**

గతంలో బాపుగారి చేతిరాత ఉత్తరాల కోసం ఇచ్చిన ప్రకటనకు
అనూహ్య స్పందన లభించడం అత్యంత ఆనందదాయకం!

23 ఏళ్లు నిండిన ఈ 'రచన' ప్రత్యేక సంచిలో....

సకల జనులకూ సుపరిచితులైన సుప్రసిద్ధ గానకళావల్లభుడు
బాపు-రమణలకు ఆత్మీయులైన
శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారి నుంచి
ఎవరికీ పరిచయంలేని అతి పిన్న వయస్కుడైన చి॥సిద్ధార్ధ వరకూ
అనేకానేకమంది అభిమానులు తమకు బాపుగారు రాసిన
ఉత్తరాలను పంపి సహకరించారు... సహకరిస్తున్నారు.
అలా అందిన ఉత్తరాల సంఖ్య కొన్ని వందలు!!!

హైదరాబాదులో గత పదిహేను రోజులుగా ప్రకటిత/అప్రకటిత విద్యుత్ సరఫరా
కోతలతో భారీ సంచిక పని తెమలడంలో జాప్యం అవుతూ వచ్చింది.
ఓ పది రోజులు ఆలస్యంగా అందిద్దామనుకున్నా వారం పైగా పండగల శెలవులతో
ముద్రణ జరిగే అవకాశం కనిపించలేదు. ఆ కారణంగా అమూల్యమైన

# బాపు ఉత్తర రచన

ప్రత్యేక సంచికను నవంబరు ఒకటవ తేదీన విడుదల చేస్తున్నాము.

**చందా బకాయిదారులకు ఈ ప్రత్యేక సంచిక పంపబడదు.**

కాపీ ఒక్కింటికి రు. 120/-(90+30) చొప్పున పంపితే
ఎన్ని కాపీలైనా రిజిష్టర్డ్ పోస్టులో పంపగలము.

**విదేశాలకు : రు. 1250/-**

మీకు కావలసిన కాపీల సంఖ్యకు సరిపడా సొమ్మును
మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి
పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**M/s RACHANA**' payable at 'HYDERABAD' and sent to :


**RACHANA**

Yadlapati's Home 1-9-286/2/P, VIDYANAGAR :: **HYDERABAD - 500 044**